# ★ యేటి వెల్లువ ★

అంగిలో చిన్న లాంతరు నీరసంగా వెలుగుతూ వుంది ప్రయాణీకులకోసం చూచీ విసిగి యింటినిద్రపోతాడు నావికుడు జోగి తూగి పడుతూవున్న అంగడి యజమాని ప్రయాణీకుల సవ్వడి విని ఉలిక్కిపడి లేచాడు ఊళ్లో ఎటుగూడ శబ్దం చేయడం లేదు ఎక్కడో కుక్కలు మాత్రం మొరుగుతున్నాయి పసువుల కొట్టాములోని ఆవుల మెడగంటలు అప్పుడప్పుడూ నీరసంగా శబ్దం చేస్తున్నాయి ఊరికి ముందర పారే యేరు మాత్రం హోరుమంటూ వుంది

బస్సు దిగిన ప్రయాణీకులు అంగడిని సమీపించేరు వాన పడుతూవున్నా తమతో వచ్చిన పాలేరును బండిని అప్పటనే వదలి యేరుదాటి వూరుచేరాలని అప్పయ్య రంగయ్యను తొందరించాడు అప్పయ్య పంతము రంగయ్యకు తెలియునుకాని ఆ రాత్రి వరకు వూరికి పోవాలంటే యీ యేరుదాటి యే మార్గమైనా దాటిపోతేగాని వీలుపడదు యేటిమీద యెత్తి ప్రయాణం మాట దాటవేదామని రంగయ్య వేసిన యెత్తు అప్పయ్య మారపు పంతము ముందు యెత్తుగా గొరగాకుండాపోయింది బీడీకట్ట అగ్గిపెట్టె తీసుకొన్న అప్పయ్య అంగడి ఆసామిని యేరు యేమాత్రం పారుతోంది అని అన్నాడు తీరిగా ఆవులించి చిటిక వేసి మనుష్యుల్ని దాటనివ్వడం లేదని ఇందాక వెళ్లొచ్చినవారు చెప్పేరు అమ్మయ్య! అని మరొకతూరి ఆవులించాడు ఆ అంగడాయన "అదేదో చూస్తాం" అనుకొన్నాడు అప్పయ్య

తుంపరగా పడుతూవున్న వాన అధికమైంది అప్పయ్య పట్టుదల యేమాత్రం తగ్గలేదు అక్కడున్నవారు చాలమంది అతన్ని ఆ ప్రయత్నం నుండి విరమింపజేయ చూచేరు చిన్నప్పటినుంచి అప్పయ్యది వ్యయబుద్ధి తాను ఒకరికి చెప్పడమేగాని యితరులచేత చెప్పించుకోవడంగానీ ఆ ప్రకారం నడచుకోవడంగాని అలవాటు లేదు బయలుదేరాడు ముందు రంగయ్య తర్వాత తాను ఆ ఎన్న యాత్రికంగా కగులుతూవున్న మానముద్రిత మూర్తి

గాఢాంధకారం కుండలో పోసినట్లు వాన నెత్తిమీద గరిచే ఉరుములు ఫెళఫెళమంటూ ఆర్భాటం చేస్తున్నాయి కన్నులు చెదరిపోయేటట్లు మెరుపులు మెరుస్తున్నాయి దోమకలు కొరుకుతున్న చలిగాలి జివ్వుమంటూ వారిమీద దాడిచేస్తోంది మెరిస్తే తప్ప ముందున్న దోవగోని గుంతలు మిట్టలు కన్పటంలేదు త్రోవలో అక్కడక్కడ చిన్న నీటివాగులు పోతున్నాయి కాళ్లంతా బురదతో నిండి నడవడమే అశక్యంగావుంది

యేరును సమీపం చేకొంది ప్రవాహపు ప్రమోత యెక్కువవుతూవుంది కష్టంమీద యేటిని సమీపంచేరు గట్టులను ఒరుసుకొని పోతూ హోరుమని శబ్దం చేస్తూ శిరమెత్తి తాండవమాడుతూ ఉద్వృత్తంగా లేచిపడుతూ నానా రభస చేస్తోంది యేరు నల్లగా మెరుమెరలాడుతూ బుసలుకొడుతున్న కెరటాలు మెరిసినపుడల్లా పడగవిప్పి ఆడే నాగుపాముల్లాగ కనపడుతున్నాయి జీవితంలో భయపడి ఒకర్ని ఆశ్రయించని వసువు తటాలున అప్పయ్య అడజేరి హృదయానికి దగ్గర జొచ్చుకొన్నది లోపల బిడియపడుతున్నా ఆపద తన్నాశ్రయించేసరికి అప్పయ్యకు యెక్కడలేని ధైర్యం తెచ్చిపెట్టుకొన్న గాంభీర్య మంతా తామైపుట్టుకొచ్చినయ్ పాదివి పట్టుకొని నేనున్నాగా అంటూ గొంతు సరిచేసుకొని సకిలిచేసి రంగయ్యను ముందుకు తోశాడు తాను వెనక అడుగుబెట్టేడు లోతుపాతుల్ని తెలుసుకోవడానికి యేటిలో దిగిన యిదరు భయపడి వెనక్కువచ్చేరు—ఇక యిదరు మాత్రం మొండిపడి ఆ గట్టు చేరనే చేరేరు కాని నీటిలో దిగిన అప్పయ్య పరిస్థితే భ్రమించింది రంగయ్య అతిక్రమించిన అడుగడుతూ కాళ్లు యెత్తిపెట్టక పని హెచ్చరిస్తూ ముందుకు నడుస్తున్నాడు ప్రవాహం ఉధృతిగావుంది, శక్తినంతా కూడదీసుకొని నెట్టుకపోతున్న వీరిని పూగించి పారేస్తోంది యేటిలో సగానికి వచ్చేసరికి నడుముల్ని దాటి ఒరుసుకొని పోతున్నాయ్ నీళ్లు ప్రవాహవేగం అడుగు పెట్టి నిలబడనీయటం లేదు శక్తి వున్నా లేకపోయినా యెటువంటి పరిస్థితుల్లోనైనా మగడి అడుగుజాడల్లో నడిచే పతివ్రతయైన భార్యగా తన ధర్మమునకన్న చేతనారహితమైన విగ్రహంలాగ వసువు భర్తను అనుసరిస్తూవుంది దుముపరకు నీళ్లు పైన సంతతధారగా జడివాన చుట్టూ జిగేల్మనే చలిగాలి హృదయం లోదడ యేటిలోని ముసురి వ్యక్తులను ఒక్కొక్కర్ని ఒక్కొక్కవిధంగా బాధపెట్టున్నాయ్ కెరటాల రాపిడి తప్ప యేవ్యక్తికీ నోటిమాట రావడంలేదు. యెదురు రొమ్ముల్ని తాకుతూవున్న ప్రవాహం, మెరుపు లోకబంగుళ్లో కర్కశపాస్త్రాల్లాగ కనబడుతున్నది ప్రస్తుతం యీ యేరుదాటి బయటపడడమెలా అనే ఆతురత తప్ప మరే జిజ్ఞాసా ఆ వ్యక్తుల హృదయాల్లో ధ్వనించటంలేదు మృత్యుగహ్వరంలో చిక్కుకొన్నామనే భీతి వారిని మతిలేనివారినిగా చేస్తోంది ప్రవాహవేగం జడివాన శబ్దం ఉరుముల గరగర గట్టున నిలబడినవారి కేకలు చైతన్యరహితులైన వీరికి వినపడనే లేదు

"పై యెల్లువ త్వరగా రాటుగొండి గట్టును చివచ్చిన కేక దిక్కులు పిక్కటిల్లచేసింది యేటి ప్రవాహంలో అణగారిపోయింది బారెడు దూరంలోనే ఎటువుంది సాహసించి ప్రాణాలకు తెగించి గట్టు చేరిన రంగయ్య "అమ్మోయ్—ప్రవాహం" అని వున్నట్లుండి గావు కేకపెట్టేడు గారితప్పి పారబాటున నుడిగుండంలో పడబోతున్న అప్పయ్య నిశ్చేతను డయ్యేడు చావు తెలివిలో యేదో ఆధారకోసం దారంలాంటి దాన్ని పట్టుకొన్న అతడు ఒక్క వూపున ముందుకు త్రోయబడి దారంతోపాటు గట్టునవున్న రంగయ్య చేతిని గుచ్చున్నాడు

పల్చని సులిమబ్బులో మకమకగా నున్న వెలుతురులో రుసరుసలాడుతున్న యేటమధ్యలో గంగాదేవిలాగ లేచిన విగ్రహం చేయెత్తి నమస్కరించి "నాతోటు నా తప్పులా" అన్నది అంతే ఆ మూర్తి నదీగర్భంలో కలిసిపోయింది

అనుకోని యీ ఘటనతో చలించిపోయిన అప్పయ్య చేతనున్న మంగళసూత్రాన్ని హృదయానికత్తుకొని చేతులు జోడించి 'భార్యగా నీ ధర్మాన్ని నిలబెట్టుకొన్నావు పతివ్రతగా నీ మంగళసూత్రాన్ని కాపాడుకొన్నావ్' అన్నాడు

ధారపోయింది ధారబోయినా చేరవలసిన సొమ్ము చేరిపోయిందనుకొన్నాడు రంగయ్య

వానలో తడిసిన అతని ముఖంలో కన్నీటి ధారలు కన్పడలేదు కబళించిన ఆహారాన్ని జీర్ణించుకోవడానికి యమయాతన పడుతూ మత్తుగా కగుల్తూవున్న కొండచిలువలాగా ఆ కటికచీకటిలో ప్రాణుల్ని హరించి ఆవులించుకొంటూ మెలికలు తిరుగుతూ పోతూవుంది యేరు ★


ప్రఖ్యాతమైన నంజన్‌గూడు పండ్లపొడి వారి
అగత్యమైన కుటుంబ ఔషధములు
కాస్మస్ — కస్తూరి మాత్రలు...సీసా 0 8-0
కర్జిక్ — గోరోజన మాత్రలు... 0-8 0
బాలక్స్ — రేచినమగుటకు మాత్రలు.. 0-6 0
మా మందుల పూర్తి జాబితాకు వ్రాయుడు
యునైటెడ్ కన్సర్న్, బందరు వీధి, మద్రాసు-1. విజయవాడ


← విరిసిన రేకులు
ఫొటో: జి. ఎస్. ఎస్. శర్మ—తేనెపోలు